


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 21-01-2024 సంపుటి: 06 సంచిక: 132 పేజీలు: 8 వెల: రూ 3-00

# అరకు కాఫీని పరిచయం చేస్తే..



**జగన్ గంజాయిని పరిచయం చేశారు**
**గిరిజనులకు ఉద్దేశించిన 16 పథకాల రద్దు**
**గిరిజనలు విద్యకు మోకాలడ్డిన జగన్**
**రవాణా వ్యవస్థను పట్టించుకోని సిఎం**
**అరకు సభలో జగన్‌పై చంద్రబాబు విమర్శలు**

విశాఖపట్నం,జనవరి20 : ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి తాను పరిచయం చేసానని, అయితే ప్రస్తుత సిఎం మాత్రం గంజాయిని పరిచయం చేశారని టిడిపి అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. దావోస్‌కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తెదేపా అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైకాపా గంజాయిని ప్రోత్సహించిందని విమర్శించారు. తనకు బాగా ఇష్టమైన ప్రాంతం అరకు అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం అరకు అని, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. 'అరకు కాఫీ' అనే పేరును తానే పెట్టానని చంద్రబాబు అన్నారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశామన్నారు. టీడీపీ కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ గంజాయిని పరిచయం చేసిందని ఫైర్ అయ్యారు. గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైకాపా. నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైకాపా చెప్పాలన్నారు. జగన్ పని అయిపోయిందని, జనసేన, టిడిపిలు కలసి ఈ ప్రభుత్వాన్ని సాగనంపుతున్నాయని అన్నారు. తమ భవిష్యత్ కోసం గిరిజనలు టిడిపికి ఓటేసి గెలిపించాలన్నారు. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ తెదేపా అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలన్నారు. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత తెదేపాది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారని చంద్రబాబు విమర్శించారు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఒక్క మంచిపని అయినా చేశాడా అని చంద్రబాబు ప్రశ్నించారు. బటన్ నొక్కడం తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. నమ్మించి మోసం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు.

# వారంపాటు ఈ- ఆఫీస్‌లు పనిచేయవు

**25 నుంచి 31 వరకు పాతపద్దతిలోనే సేవలు**
**అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశాలు**



అమరావతి,జనవరి20(ఆర్‌ఎన్‌ఎ): రాష్ట్రంలో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి సచివాలయ శాఖలు, శాఖాధిపతులు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, రాష్ట్ర యూనిట్లు, జిల్లా ప్రభుత్వ కార్యాలయాల న్నింటిలో ఈ?ఆఫీస్‌లను ప్రస్తుత వెర్షన్ నుంచి కొత్త వెర్షన్‌కు మార్పు చేస్తున్నారు. అందువల్ల ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రస్తుత పాత వెర్షన్‌లోని ఈ-ఆఫీస్‌లు పనిచేయబోవని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఆరు రోజుల్లో కార్యాలయాల్లో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. కొత్త వెర్షన్ ఈ? ఆఫీస్‌లు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. అప్పటి వరకు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎస్ సూచించారు. కొత్త వెర్షన్‌పై ఈ నెల 23, 24 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల వరకు మాస్టర్ శిక్షకులను డెవలవ్ చేయనున్నట్లు ఐటీ శాఖ పేర్కొంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మాస్టర్ శిక్షకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపింది. సచివాలయ శాఖలు, శాఖాధిపతుల కార్యాలయాల నుంచి మాస్టర్ శిక్షణకు సిబ్బందిని పంపాలని ఐటీ శాఖ సూచించింది.

# పందుల గుంపుగా వస్తున్న ప్రతిపక్షాలు

**రాష్ట్రాన్ని ముక్కలు చేసి..సంపదను దాచుకున్న బాబు**
**నాన్‌లోకల్ పొలిటీషియన్లు మనకు అవసరం లేదు**
**విజయవాడలో చంద్రబాబుపై మంత్రి రోజా ఫైర్**



విజయవాడ,జనవరి20 : ప్రతిపక్షాలు పందులు వస్తున్నట్లు గుంపులుగా వస్తున్నాయని... ఆ దొంగలకు.. పందులకు బుద్ధి చెప్పాలంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. కళాకారులు కళారూపంలో ఆ పని చేయాలన్నారు. అందరం జగనన్న కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలను పందులతో పోలుస్తూ మంత్రి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని ముక్కలు చేసి... అప్పుల పాలు చేసి.. డబ్బులు హైదరాబాద్‌లో దాచుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉండి చుట్టపు చూపుగా ఇక్కడికి వస్తున్నారని మండిపడ్డారు. నాన్ లోకల్ పొలిటీషియన్స్ మనకు అక్కర లేదు అంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. వారి డేటా గత ప్రభుత్వాలు తీసుకోనందున గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ రోజు డేటా ఉంది కాబట్టి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గుర్తింపు కార్డు ఉంటే దప్పు కళాకారులకు పింఛను ఉంటుందన్నారు. కళాకారులకు అండగా ఉండాలనే జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఏపీలో కళాకారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రక్క రాష్ట్రాల్లోనూ ఇవ్వలేదని మంత్రి రోజా పర్కొన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక కథనాలు రాస్తున్న పచ్చపత్రికలపై మంత్రి ఆర్కే.రోజా ఫైర్ అయ్యారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అంటే మీకు గౌరవం లేదా అని సూటిగా ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చూపించేందుకు మనసు రాలేదా అని మండిపడ్డారు. అంబేద్కర్‌కు నిజమైన వారసుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అందరూ అభినందిస్తుంటే పచ్చ మీడియా తట్టుకోలేకపోతోందని అన్నారు. పచ్చ మీడియాను..పత్రికలను బహిష్కరించాలన్నారు. శుక్రవారం రోజున ఒక్క నిమిషం కూడా అంబేద్కర్‌ను చూపించలేకపోయారని మంత్రి రోజా తెలిపారు. అంబేద్కర్‌ను పచ్చమీడియా అవమానించిందని.. అంబేద్కర్‌కు అండగా నిలబడిన వర్గాలను కూడా అవమానించిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాల్ మనీ సెక్స్ రాకెట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికి అంబేద్కర్ విగ్రహాన్ని వాడుకున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. వంద అడుగుల విగ్రహం పెడతానని చెప్పిన చంద్ర బాబు.. ఒక్క విగ్రహమైనా పెట్టాడా? అని ప్రశ్నించారు. ప్రచారాలు, సమస్యల డైవర్షన్‌కు చంద్రబాబు అంబేద్కర్‌ను వాడుకున్నారని అన్నారు. తోపు.. తురుము అని చెప్పుకునే చంద్రబాబు విజయవాడ నడిబొడ్డులో ఏరోజైనా ఇలాంటి కార్యక్రమం చేయగలిగారా? అని నిలదీశారు. అంబేద్కర్ స్మృతివనం చూసేందుకు రెండు కళ్లు సరిపోవని, మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని తెలిపారు.

# కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లా రైతాంగాన్ని ఆదుకోండి

**జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్**





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 20-జిల్లాలో తీవ్ర వర్షాభావ కరవు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతాంగాన్ని అన్ని రకాల ఆదుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను సూచించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ గారితో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి.నాగి రెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాజమోహన్ రెడ్డి, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతుల వేసిన పంటకు ఈ క్రాప్ బుకింగ్ తో పాటు పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అనుమతించిందని నర్సరీల్లో సంబంధిత ప్లాంటేషన్ కు చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. సాగునీటి కాలువలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల పరివాహక ప్రాంతాలోని రైతులకు నీటి సౌకర్యం కల్పించి వేసుకున్న పంటలను కాపాడేందుకు ప్రయత్నించాలని సంబంధిత అధికారులను కోరారు. ఇన్పుట్ సబ్సిడీ ప్రీమియంపై రైతుల్లో ఆందోళన ఉందని ఈ అంశంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించినప్పటికీ తీవ్ర నిర్లక్ష్యం చేశారని చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు అలసత్వాన్ని విడనాడి రైతుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకుని చురుకుగా పనిచేసి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ రబీలో సాగు చేసుకున రైతులకు కరువు పరిస్థితులపై వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జొన్న పంట కొనుగోలు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్బీకే లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు ఎలా వుందని సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ కింద ఈ సంవత్సరం ఖరీఫ్‌కు 9 రకాల పంటలు మరియు రబీకు 6 రకాల పంటలకు వున్నాయని ఆర్బీకే ల ద్వారా గ్రామ సభలు నిర్వహించి రైతులకు అర్థమయ్యేలా ఏఏ పంటలకు ఎంత ఇన్సూరెన్స్ వస్తుందనే అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమయ్యే విత్తనాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ అధికారులను సూచించారు. రైతులకు అవసరమయ్యే సూచనలు సలహాలు ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ ఏడీఏలు, గ్రామ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలన్నారు.×ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారి నాగరాజు. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 60శాతం టిడిపి ఖాళీ కావడం ఖాయం

## అనుచరుల కోరికతోనే వైసిపిలో చేరిక: నాని



విజయవాడ,జనవరి20 : రాజీనామా అనంతరం తన అనుచరులతో సమావేశం తర్వాతే వైఎస్సార్‌సీపీలో చేరాలని అనుకున్నానని విజయవాడ ఎంపి కేశినేని నాని స్పష్టం చేశారు. సీఎం జగన్ పిలుపుతో వెంటనే వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వెల్లడించారు. టీడీపీ 60 శాతం ఖాళీ అవుతుందని ఇప్పటికీ చెబుతున్నానని అన్నారు. రాజకీయాల్లో తన స్థాయి చంద్రబాబు స్థాయి ఒక్కటేనని.. స్థాయిలో లోకేష్.. తన కంటే చాలా తక్కువని అన్నారు. కాల్ మనీ, అక్రమ వ్యాపారాలు చేసే వాళ్ల గురించి తాను మాట్లాడనని ఎంపీ కేశినేని నాని అన్నారు. శనివారం కంచికచర్ల మండలం పెండ్యాలలో 70 లక్షల అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడారు. కేశినేని చిన్ని వ్యాఖ్యలపై.. ఎన్నికల అనంతరం ఈవీఎంలు ఓపెన్ చేసిన తర్వాత మాట్లాడుతానని అన్నారు. ఉత్తర కుమార ప్రగల్భాలు పలకొద్దని, గతంలో తనతో ఉన్న అనుచరులను తనతో రమ్మని పిలవలేదని తెలిపారు.

# సంపాదకీయం

ఆదివారం 21-01-2024

## అయోధ్యపై అపశకునాలకు తావులేదు !

రామో విగ్రహవాన్ ధర్మః..అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రామచంద్రుడు...రామయణం మొత్తం ధర్మపాలన, ధర్మబద్ధత గురించే చెబుతుంది. మనిషి నడవడిక మొదలు..ఎవరు ఎలా నడచుకోవాలో చెబుతుంది. రామయణం రాసిన వాల్మీకి మహర్షి నిజంగా గొప్పవాడు. రాముడు నడయాడిన అయోధ్య ఇప్పుడు పావన అయోధ్యగా మారుతోంది. ముష్కరుల దాడిలో భారతీయ హైందంవాన్ని దెబ్బతీసినా.. శతాబ్దాలుగా చేస్తున్న పోరాటలకు చరమగీతం పడింది. జగదానంద కారకా..జయ జానకి ప్రాణ నాయక ..శుభ స్వాగతం..ప్రియా పరిపాలక మంగళకరం నీరాక..మా జీవనమే పావనమవుగాక..అంటూ భక్తకోటి ఆశ్రీరాముడ్ని తలచుకుని పాడుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాత్కారించబోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరి ఘనతా ఉంది. అది ఓ ఆలయానికి సంబంధించిన గట్టం కాదు. మన తరతరాల సంస్కృతికి, వారసత్వ సంపదకు చిహ్నం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మనమంతా వెలుగుదివ్వెల్లా ముందుకు సాగాల్సిన సమయమిది.అయోధ్యలో భవ్యమందిర నిర్మాణం జరిగింది. 22న మనమంతా ఎదురు చూస్తున్న మహాక్రతువు ప్రారంభం కానుంది. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకుని సగర్వంగా ఆచరించే శుభ ఘడియగా దీనిని భావించాలి. ఇక్కడ తర్కాలకు, విమర్శలకు తావు లేదు. అయోధ్య ముహూర్తం సరైనదా కాదా అన్న వివాదాలకు సమయం కాదిది. ఎవరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారన్న రాజకీయాలకు వేదిక కాదు. భారతీయులు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులంతా ఒక్కటై పిక్కటిల్లేలా రాముడికి వందనం చేయాల్సిన సమయమిది. ధర్మాన్ని కాపాడుతామని ప్రతిన చేయాల్సి సమయమిది. ఇక్కడ పండిత విమర్శలకు, రాజకీయ కుసంస్కారాలకు ఆస్కారం లేదు. శతాబ్దాల కింద ముష్కరుల దాడిలో ధ్వంసమైన హైందవాన్ని పునరుద్దరించుకునే సమయం మాత్రమే. దీనికి మీనమేషాలు లెక్కించాల్సిన అవసరం లేదు. నిత్యం మనమంతా ఉదయం కోసం ఎదురు చూస్తాం. ఎదురు చూడాలి. ఈరోజుకంటే రేపు గొప్పది... ఎదురు చూడటంలో నమ్మకం ఉంది. ఆశ ఉంది. మనోబలం ఉంది. శ్రద్ధ ఉంది. ఇష్టం ఉంది. అపారమైన ప్రేమ ఉంది. బతకాలన్న కోరిక మెండుగా ఉంది. వసంతం కోసం కోయిల, కోయిల కోసం వసంతం ఎదురు చూస్తాయి. ఎంతో కష్టపడి తాను పోగుచేసిన తేనెను, మనిషి కోసం తేనెటీగ త్యాగం చేస్తుంది. ఆ సహజత్వంలో అపారమైన ప్రకృతి ప్రేమ ఉంది. కారణజన్ములను కన్న తల్లులు కూడా తొమ్మిది నెలలు తమ గర్భంలో మోసి వారి రాకకోసం ఎదురుచూస్తారు. ఈ 'రోజు' వెళ్లిపోతుంది. 'రేపు' చిరునవ్వులతో మనముందు సాక్షాత్కరిస్తుంది. కొత్త ఆశలు రెక్కలు తొడుక్కుని వస్తాయి. కొత్త చిగుళ్లతో చెట్లు ముస్తాబవుతాయి. కొత్త సూర్యుడు బంగారు పూలరథంమీద వస్తాడు. భవిష్యత్తులో జరగబోయే అద్భుతాల కోసం మనమంతా విధిగా ఎదురుచూడాలి. ఎందుకంటే రామాయణంలో గుహుడు ఎదురుచూశాడు. శబరి అలాగే ఎదురుచూసింది. కౌసల్య ఎదురు చూసింది. దశరథుడు ఎదురుచూశాడు. అయోధ్య ఎదురుచూసింది కూడా శ్రీరాముడి జననం కోసం. అలాగే ఇప్పుడంతా ప్రపంచమంతా అయోధ్య రాముడి ఆలయం కోసం ఎదురు చూస్తోంది. శతాబ్దాల స్వప్నం సాకారం అయ్యే ఘడియలు సమీపిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రముఖులంతా హాజరుకాబోతున్న ఈ మహా సంబురం వేళ అయోధ్య సరికొత్తగా తనను తాను ఆవిష్కరించుకుంటోంది. విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామమందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ఉవ్విళ్లూరుతోంది. 22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహుర్తాన విగ్రహా ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగ నుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్ఛస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహుర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం. భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య రీవీ ఇసుమంత కూడా చెక్కు చెదరకుండా అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణం సాగింది. ఈ అర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది. ఇక కొందరిలో మరో శంక కలుగుతోంది. దీనిపైనా రాజకీయాలు నడుస్తున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన జరుగకుండానే...పూజలు చేయకుండానే అక్షతలు ఎలా వచ్చాయి అని చాలా మందికి సందేహం కలిగింది. చాలామంది ఇదే వారి సందేహమని అన్నారు. మనకు పంపిణీ చేస్తున్న అక్షింతలు విగ్రహ పూజకి సంబంధించినవి కావు. వాటిని అక్కడి పురోహితులు విజయ 'అక్షతలు'అని వర్ణించారు. 500 సంవత్సరాల పోరాటం తరువాత రాముని ఆలయ నిర్మాణానికి మనకు అవకాశం దక్కింది కనుక, ఆలయ నిర్మాణాన్ని విజయంగా భావించి, నిర్మాణం జరిగిన తరువాత, బాల రాముని సన్నిధిని కలిగిన ఆలయ ప్రాంగణంలో, విజయ అక్షతలను బియ్యమూ,పసుపూ ఆవునెయ్యిలతో వేద మంత్రోచ్చారణ చేస్తూ కలిపి ఇంటింటికీ పంపించాలని సంకల్పించారు. రాముడు వనవాసం తరువాత అయోధ్యకి తిరిగి వస్తుండగా అందరూ అక్షతలూ పూలూ చేతులలో పట్టుకుని ఆయన రాగానే వాటిని చల్లి.. ఆహ్వానం పలికారట. అలాగే మరల అయోధ్య లో రాముని ప్రతిష్ఠ జరిగినప్పుడు ఆ ఆలయంలో ముందుగా తయారైన ఈ 'విజయ అక్షతలు' మనం ఇంట్లో పూజకు వాడి శిరస్సున ధరించా లని ఉద్దేశ్యం.

## కులగణన కోసం అన్ని ఇళ్లు సర్వే చేయండి

### రవిచంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 20-.మునిసిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కుల గణన కోసం పక్కా సర్వే నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి సచివాలయ ఉద్యోగులకు సూచనలు జారీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం అధికారులతో, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పది రోజుల పాటు ఇంటి ఇంటికి వెళ్ళి సచివాలయ సిబ్బందిచే కుల గణన సర్వే చేయించాలని, కులాల వారి జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోగతి నమోదు చేయాలని అన్నారు. ఈ కులగణన ద్వారా అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రజా పథకాలు లబ్ధి చేకూర్చడానికి, పథకాలు సక్రమంగా అమలు పరచి తద్వారా సామాజిక న్యాయాన్ని పెంపొందించేందుకుఉపయోగ పడుతుందన్నారు. కుల గణన నిర్వహణపై విస్తృత స్థాయి అవగాహన ప్రచారం కూడా చేయడం జరిగిందన్నారు. కుల గణన జరుగు రూట్ మ్యాప్, రోజువారీ సర్వే షెడ్యూల్ వార్డు సచివాలయము నందలి నోటీసు బోర్డు నందు ప్రదర్శించాలన్నారు. పట్టణంలో అన్ని వార్డుల్లో కుల గణన నిర్వహణ అన్ని గృహాలు వేటిని విస్మరించకుండా గణన చేయాలని అన్నారు. వసతి గృహములు, వృద్ధా ఆశ్రమములు మొదలైనవి గణన చేయునప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సచివాలయ సిబ్బంది కీ ఆదేశించారు. కులగణన నిర్వహించెందుకు ప్రభుత్వంచే రూపొందించిన యాప్ నందు వివరాలు నమోదు చేయాలని సూచించారు.

## అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించాలి...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 20 40వ రోజు రాస్తారోకో కార్యక్రమం అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి, సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులుపి. రామాంజనేయులు,ఎవి.భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,యుటిఎఫ్ జిల్లా సీనియర్‌నాయకులు అబ్దుల్ లతీఫ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గల దీక్షా శిబిరం నుండి అంగన్వాడీలు రైల్వే స్టేషన్ మీదుగా ర్యాలీగా వెళ్లి అమ్మ హోటల్ సర్కిల్ నందు గంటకు పైగా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో సమ్మెను ఉధృతం చేస్తూ నాలుగు రోజుల నుండి అంగన్వాడి రాష్ట్ర నాయకత్వం ప్రాణాలకు తెగించి విజయవాడ నడిబొడ్డులో ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారని వారికి ఏదైనా జరగరానిది జరిగితే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు.ప్రభుత్వ బెదిరింపులకు అంగన్వాడీలు భయపడరన్న విషయాన్ని మొండి ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించాలని అన్ని పార్టీలు,ప్రజా సంఘాలు,అన్ని వర్గాల ప్రజల మద్దతు అంగన్వాడీలకు ఉన్నదని పరిస్థితులు చేయి దాటకముందే సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కిహరి,ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అశోక్,ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు రహమద్బి,సుమలత,ఆదిలక్ష్మి,రామలక్ష్మి,వరలక్ష్మి,విజయలక్ష్మి,నాగలక్ష్మి,మాధవి,సువర్ణ,టి.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి దళితులపై కపట ప్రేమ....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 20 రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సూచనల మేరకు శనివారం డోన్ పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహము దగ్గర వైకాపా ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా మరియు 5 ఏళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శీనుకి మద్దతుగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, గంధం శ్రీనివా సులు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నాడని, ఈ వైసిపి ప్రభుత్వంలో ఎక్కువగా దళితులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నా రని , 27సంక్షేమ పథకా లు రద్దు చేయడం దుర్మార్గమని అని అన్నా రు. ఎస్సీ బీసీ మైనారిటీ కార్పోరేషన్ లను నిర్వీర్యం చేశారని. వ్యక్తులపై, వ్యవస్థల పై దాడి చేయడమే వైసీపీ ప్రభుత్వం విధానం. ఆకు రౌడి లో నుంచి ఆర్థిక నేరగాళ్ళ వరకు అంతా వైసిపిలోనే ఉన్నారని , తమ అక్రమాలు, అరాచకాలకు సహకరించని వారిని దాడులు ,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు.అంబేద్కర్ గారి విగ్రహము పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేవని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్, మండల ఎస్సీ కమిటీ నాయకులు కొచ్చెరువు పెద్ద రామచంద్రుడు, కొచ్చెరువు చిన్న రామచంద్రుడు, గంధం చరణ్, యూనిట్ ఇంచార్జ్ వీరాంజి,బిసి కమిటీ నాయకులు రామదుర్గం జయరాముడు,మెకానిక్ భాష, మధు, ఐటిడిపి మురళీ, ఐటిడిపి బ్రహ్మం,అశోక్, ఫిలిప్, శ్రీరాములు, ఐటిడిపి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం ఎదగకూడదనే వారి అబిప్రాయం

### పచ్చపత్రిక తీరుపై మండిపడ్డ మంత్రి వేణు

విజయవాడ,జనవరి20(ఆర్ఎన్ఎ): ఈ సమాజం ఎదగకూడదనేదే పచ్చపత్రిక ఆలోచన అంటూ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. వారికి మంచి జరిగితే నచ్చదని, చంద్రబాబుకు మద్దతుగా రాసేవన్నీ రోతరాతలేనని మత్రి దుయ్యబట్టారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అమ్మ ఒడితో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జరిగిందని, ఈ సమాజానికి నీ రాతల వల్ల ఇచ్చే సందేశమేంటి అంటూ పశ్నించారు. చంద్రబాబు చెప్పే అబద్దాలను రాయడమే నీ పనా.. 2024లో నీ రోత రాతలకు కాలం చెల్లుతుంది. లక్షలాది మంది వస్తే తట్టుకోలేక తప్పుడు వార్తలు రాస్తావా? బాధ్యత మరిచి వార్తలు రాస్తున్న ఈనాడుని బహిష్కరించే రోజులు దగ్గర్లో ఉన్నాయ్. ఈనాడు వార్తలు అంబేద్కర్‌ను అవమానించినట్లుగానే మేం భావిస్తున్నాం. ఈనాడు పత్రిక తక్షణమే డా.బి.ఆర్.అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలని మంత్రి వేణు మండిపడ్డారు.

## అభివృద్ధి పనులను చూడండి

### మాయ మాటలు నమ్మద్దు

### శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 20 - నంద్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని కళ్లుండి చూడని టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల ఓల్డ్ టౌన్లోని 2వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదల చేసిన 20లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే 2,3,5 వార్డుల పరిదిలో షాలిన్ మసీద్ నుండి నడిగడ్డ వరకు 2కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు కొంత మేర నిర్మాణం చేపట్టవలసి ఉన్న నేపథ్యంలో ఆ రోడ్డును సంపూర్తి చేసేందుకుగాను 40 లక్షల నిధులను విడుదల చేసి భూమిపూజ నిర్వహించారు. త్వరలో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు సాధిక్, సమ్మద్, కలాం, ఆరిఫ్ నాయక్, తబ్రేజ్, కృష్ణమోహన్, కో ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, సలాముల్లా హాజరయ్యారు.

## బిజెపి బలోపేతానికి పట్టణ కమిటీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 20 నంద్యాల పట్టణంలో బిజేపి పార్టీ బలోపేతానికి పట్టణ కమిటీ ఏర్పాటుచేసినట్లు బిజేపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. శనివారం నంద్యాల బిజేపి కార్యాలయంలో జిల్లా బిజేపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి అధ్వర్యంలో పట్టణ కమిటీని ఏర్పాటుచేశారు. పట్టణ కమిటీలో ఉపేంద్ర నాథ్ రెడ్డి. కృష్ణ మూర్తి. సాయి తో పాటు 20 మందిని కమిటీలో తీసుకున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయానికి పట్టణ కమిటీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే బూత్ కమిటీలు ఏర్పాటుచేసిన విషయాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల బిజేపి అధ్యక్షులు కసెట్టీ చంద్ర శేఖర్,మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,స్వాతి,శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎమ్మిగనూరులో అన్నదాన కార్యక్రమం..




విభారె న్యూస్ జనవరి 20 ఎమ్మిగనూరు..22 వ తేదీ సోమవారం అయోధ్యలో శ్రీ బాల రామ మందిర ప్రారంభోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించబడతాయి. సోమవారం మధ్యాహ్నం యు.కె. శ్రీనివాసులు,వారి కుమారులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. పై కార్యక్రమములకు భక్తాదులు విరివిగా పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రులు అగువలెనని ఉప్పర సంఘం అధ్యక్షులు యు.కె. రాజశేఖర్ భక్తులకు పిలుపునిచ్చారు.

# పొలిటికల్ పార్టీలకు ఫ్యామిలీ స్ట్రోక్

విజయవాడ, జనవరి 20, ఎన్నికల వేళ పొలిటికల్ పార్టీలకు కొత్త టెన్షన్ వెంటాడుతోంది. పొలిటికల్ పార్టీలకు ఫ్యామిలీ స్ట్రోక్ తప్పడం లేదు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి పరోక్షంగా కేటీఆర్, కవిత కారణమనే టాక్ ఉంది. కవిత లిక్కర్ స్కాం వ్యవహారం ఓ వైపు, కేటీఆర్ అహంకారం మరో వైపు బీఆర్ఎస్‌ను దెబ్బతీశాయనే చర్చ ఎన్నికల ఫలితాల అనంతరం జోరుగా సాగింది. కుటుంబంలోని అందరికి కేసీఆర్ పదవులు కట్టబెట్టారనే ప్రచారం సైతం బీఆర్ఎస్‌కు ఎన్నికల ఫలితాల్లో ప్రతికూలంగా మారింది. ప్రజల విశ్వసనీయత కోల్పోయిన తరుణంలో ఎంపీ ఎలక్షన్స్‌లో సైతం బీఆర్ఎస్‌కు షాక్ తప్పదనే టాక్ నడుస్తోంది. మళ్లీ కవిత వ్యవహారాన్ని తెరపైకి తేవడంతో గులాబీ పార్టీకి చిక్కులు తప్పవనే చర్చ సాగుతోంది.ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ పొలిటికల్ ఫ్యామిలీ వార్ పీక్స్‌కు చేరుకుంది. తెలంగాణలో వైఎస్సార్టీపీ పార్టీతో తన మార్క్ పాలిటిక్స్ చూపిన షర్మిల ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్‌గా నియమించడంతో ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్‌లో ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే జగన్ పథకాలను, పాలనను షర్మిల ఎండగడతారా..? ఒక వేళ సీఎం జగన్ పాలనను ప్రశ్నించకుంటే అక్కడి ప్రజలు యాక్సెప్ట్ చేస్తారా అనేది హాట్ టాపిక్‌గా మారింది. షర్మిల ఎంట్రీతో వైసీపీకే లాభమని ఓ వాదన ఉండగా.. షర్మిల నిర్ణయాలపై ఉత్కంఠ నెలకొంది.అక్కడ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగి దూకుడుగా వ్యవహరిస్తారా..? అనేది తేలాల్సి ఉంది. మరో వైపు కుమారుడి ఎంగేజ్‌మెంట్‌లో సైతం సీఎం జగన్‌తో షర్మిల సఖ్యతగా ఉన్నట్లు ఎక్కడా కనిపించలేదు. దీంతో రాజకీయాల పరంగా షర్మిల స్టాండ్ ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ఆమె పోటీ చేసే స్థానంపై కూడా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నేతలు షర్మిలను టార్గెట్ చేసి కామెంట్స్ చేస్తారా..? దానికి జగన్ సైలెంట్‌గా ఉండి యాక్సెప్ట్ చేస్తారా వంటి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.టీడీపీకి గతంలో మద్దతు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ కొన్ని రోజులుగా సైలెంట్ అయ్యారు. టీడీపీ చీఫ్ చంద్రబాబు అరెస్ట్‌ను సైతం ఆయన ఖండించలేదు. అంతకు ముందు చంద్రబాబు భార్యపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఆయన రియాక్ట్ అయ్యారు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించడంతో ఒక్క సారిగా బాలకృష్ణ అభిమానులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రెండుగా విడిపోయారు. సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ మధ్య వార్ స్టార్ట్ అయింది.ఇది వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఎఫెక్ట్ చూపుతుందనేది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే ఎన్నికల సమయంలో ఓపిక పడితేనే సానుకూల ఫలితాలు వస్తాయని.. ఇలా సొంత పార్టీలో ఫ్యాన్స్, కేడర్ చీలిపోతే ఆ పార్టీకే నష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి షర్మిల, జగన్‌కు నష్టం చేస్తారా..? ప్రభుత్వ వ్యతిరేఖ ఓట్ల చీలికతో లాభం చేస్తారా..? టీడీపీలో నందమూరి బాలకృష్ణ వర్సెస్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ వార్ ఎన్నికల నాటికి కంటిన్యూ అయితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది తేలాల్సి ఉంది.

## జై భారత్ లక్ష్యాలు సాధ్యమేనా

విశాఖపట్టణం, జనవరి 20, ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ ఉచిత పథకాల మీద ఆధారపడుతున్నాయి. ప్రజలు ఓట్లు వేయాలంటే రకరకాల స్కీముల్ని పెట్టాలనుకుంటున్నారు. కానీ ఈ రాజకీయ పార్టీలన్నింటికీ భిన్నంగా మేనిఫెస్టో రెడీ చేసుకుంటోంది జై భారత్ నేషనల్ పార్టీ. మాజీ సీబీఐ జేడీ లక్ష్మినారాయణ పెట్టిన కొత్త పార్టీ అది. దేహి అని ప్రభుత్వం వైపు చూడకుండా, స్వావలంబన సాధించే స్థాయికి ప్రజల ప్రమాణాలను పెంచడమే జైభారత్ నేషనల్ పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. అవసరమైతే ప్రభుత్వానికే ప్రజలు సాయం అందించేలా, కులమతాలకు అతీతంగా, ప్రజా ప్రగతిని సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రముఖ న్యాయవాది, బహుజన సమాజ్ పార్టీ నాయకుడు లంకా కరుణాకర్ దాస్ జైభారత్ నేషనల్ పార్టీలో జేడీ లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. ఆయనతోపాటు పలువురు దళిత, క్రిస్టియన్ నాయకులు పెద్ద ఎత్తున జైభారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని కేసీ ఫంక్షన్ హాలులో జరిగిన సభలో జేడీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను, బడుగుబలహీన వర్గాలను పైకి తేవడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. అందుకే, డాక్టర్ లంకా కరుణాకర్ దాస్ కు జైభారత్ నేషనల్ పార్టీలో ఉపాధ్యక్ష పదవి ఇచ్చి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారుభయపడకు.. నిన్ను పేరు పెట్టి పిలిస్తున్నా... అంటూ, బైబిల్ వాక్యాన్ని ఉటంకించిన జేడీ లక్ష్మీనారాయణ అవినీతి, విధ్వంసం, డ్రగ్స్, రౌడీయిజం లేని ఆంధ్రప్రదేశ్ కావాలన్నారు. తనకు పలు రాజకీయ పార్టీల నుంచి ఆహ్వానాలు, ఒత్తిడులు ఉన్నా నిజాయితీ కలిగిన జేడీ లక్ష్మీనారాయణ సారధ్యం వహిస్తున్న జైభారత్ నేషనల్ పార్టీలో తాను చేరారని డాక్టర్ లంకా కరుణాకర్ చెప్పారు. ఆర్థిక బానిసత్వం నుంచి విముక్తి కోసం ప్రజలంతా జై భారత్ పార్టీని బలపరచాలని లంకా కరుణాకర్ పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా తన క్రిస్టియన్ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన తాము, రాష్ట్రంలోని 676 మండలాల్లో ఉపాధి కల్పన, మహిళల ఉన్నతి కార్యక్రమాలను చేపడతామన్నారు. ఏపీలోని అన్ని పార్టీలు ప్రత్యేక హోదా సాధించే ప్రయత్నాన్ని చిత్తశుద్ధిగా చేయలేదని విమర్శించారు. దళిత క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన నేతలు జైభారత్ నేషనల్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వెంటనే జైభారత్ నేషనల్ పార్టీకి ఉపాధ్యక్షుడిగా డాక్టర్ లంక కరుణాకర్ దాస్ ను నియమిస్తూ, పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ప్రకటన చేశారు. బి.ఎస్.పి. నాయకుడిగా, అడ్వకేట్ గా, క్రిస్టియన్ సంఘాల ప్రతినిధిగా ఉన్న కరుణాకర్ కు దళితుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఈ పదవి కల్పించినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా లంక కరుణాకర్ పార్టీ కార్యక్రమాలు విస్తృత పరిచేలా పనిచేయాలని జేడీ లక్ష్మీనారాయణ సూచించారు.

# రాజు గారు రిటైర్మెంటేనా

విజయనగరం, జనవరి 20, అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్. చంద్రబాబు నాయుడు తర్వాత పార్టీలో అత్యంత సీనియర్ అయిన అశోక్ గజపతి రాజు గత కొంతకాలంగా మౌనంగా ఉంటున్నారు. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు పేరు కొద్దికాలం నుంచి వినపడటం లేదు. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అప్పుడప్పుడు విజయనగరానికి వచ్చినా పెద్దగా పట్టించుకోవడం లేదు. రాజకీయాలను కూడా పట్టించుకోకుండా ఉన్నారు. ఈసారి అశోక్ గజపతి రాజు పోటీ చేస్తారా? లేదా? అన్నది సందేహంగా మారింది.అసలు కారణమిదేనంటున్న పార్టీ నేతలు కనిపించడం.. వినిపించడం లేదే... అశోక్ గజపతి రాజును పార్టీ కూడా పట్టించుకోకపోవడం ఇక్కడ విశేషం. మీటింగ్ లలో కనిపించడం లేదు. ఆయన పేరు కూడా ఎక్కడా నేతల నోటి నుంచి ప్రస్తావనకు రావడం లేదు. రాజుగారి శకం రాజకీయంగా ముగిసినట్లేనన్న కామెంట్స్ ఆ పార్టీలో వినపడుతున్నాయి. గత ఎన్నికలలో ఓటమి తర్వాత అశోక్ గజపతి రాజులో కొంత నైరాశ్యం అలుముకుంది. దీంతో పాటు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ట్రస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకుంది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. పార్టీ కొంత మేర అండగా ఉన్నప్పటికీ ఆ తర్వాత పెద్దగా టీడీపీ కూడా పట్టించుకోవడం లేదన్నది ఆయన మనసులో బలంగా నాటుకు పోయింది. మరోవైపు పార్టీలో కొత్త రక్తం వస్తుంది. పాత వాళ్లను సాగనంపే ప్రక్రియ మొదలయినట్లేనని అశోక్ గజపతి రాజు గ్రహించినట్లున్నారు. ముఖ్యంగా లోకేష్ వంటి యువనేతలు పార్టీపై పెత్తనం చేస్తున్న సమయంలో తమ మాట చెల్లుబాటు కాదని భావించిన అశోక్ గజపతి రాజు సైడ్ అయిపోయారని అంటున్నారు. గత ఎన్నికల్లో విజయనగరం శాసనసభ నుంచి తన కుమార్తెను, విజయనగరం లోక్‌సభ నుంచి తాను బరిలోకి దిగి ఓటమి పాలయిన తర్వాత కొంత కాలంపాటు యాక్టివ్ గానే ఉన్న పెద్దాయన ఆ తర్వాత పెద్దగా కనిపించడం మానేశారు. రాజకీయాల్లోకి ఇంకా కొనసాగి తనతో పాటు తన కుటుంబానికున్న గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయడం ఎందుకని ఆయన ప్రశ్నించుకున్నట్లుంది. ఇప్పటి రాజకీయాలను తాను చేయలేరు. ఆయనలో ఉన్న నిజాయితీ ఆవైపుగా నడవనివ్వదు. డబ్బులు మాత్రమే కాదు.. అబద్ధాలు చెప్పి గెలవగలగాలి. ఆ పని అశోక్ గజపతి రాజు చేయలేరు. ఆయన నైజం తెలిసిన వారికి ఎవరైనా ఇది అర్థమవుతుంది. అందుకే ఆయన కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతున్నారు. పైగా ఆరోగ్య పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. వయసు మీద పడుతుంది. ఈ తరుణంలో రాజకీయాల్లో చురుగ్గా ఉండలేమని, ఈ తరం నేతలతో నెగ్గుకు రాలేమని భావించి అశోక్ గజపతి రాజు సైలెంట్ అయ్యారంటున్నారు. పార్టీ కూడా ఆయన అలా ఉండి పార్టీకి మద్దతిస్తే సరిపోతుందిలేనని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పేరు ఎక్కడా వినిపించడం లేదు. ఆయన కూడా కనిపించడం లేదు.

# నెగిటివ్ ప్రచారం నమ్ముకున్నటీడీపీ, జనసేన

నెల్లూరు, జనవరి 20, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక కారణాలున్నాయి. అందులో ఒక కారణం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రూపొందించిన నెగిటివ్ ప్రచారం. ఈ యాడ్స్ ప్రజల్లోకి వేగంగా వెళ్లడమే కాకుండా ఆకట్టుకునేలా ఉండటంతో ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపారన్న ఒక అంచనాలు మాత్రం వినిపించాయి. ఇప్పుడు అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ వైసీపీ మీద కూడా తెలుగుదేశం పార్టీ నెగిటివ్ ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు యాడ్స్ రూపొందించే వారికి ఈ పనిని అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి యాడ్స్ రూపొందించిన వారి చేతనే ఈ ప్రకటనలు తయారు చేయించే పనిలో సైకిల్ పార్టీ ఉంది. షర్మిలను మార్చరన్న గ్యారంటీ ఉందా? ప్రజలను ఆకట్టుకోవాలంటే... తెలంగాణ ఎన్నికల్లో “పదేళ్ల అహకారం పోవాలి.. పదేళ్ల విధ్వంసం పోవాలి”,”మార్పు రావాలి – కాంగ్రెస్ కావాలి” అన్న నినాదాలు కూడా ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. కారు పంక్చర్ అయినట్లు చూపించిన యాడ్స కాంగ్రెస్ ను ప్రజలకు మరింత చేరువ చేశాయని టీడీపీ అధినేత చంద్రబాబు సయితం విశ్వసిస్తున్నారు. ఐదేళ్ల విధ్వంసం అంటూ యాడ్స్ రూపొందించాలని ఇప్పటికే కొన్ని కంపెనీలకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. అలాగే ఫ్యాన్ రెక్కలు విరిగినట్లు కూడా ఈ యాడ్స్ ద్వారా చూపించి ప్రజలకు పార్టీని చేరువ చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పాజిటివ్ యాడ్స్ కంటే ప్రజలను నెగిటివ్ యాడ్స్ నే ఎక్కవగా ఆకట్టుకుంటాయన్న విషయం తెలంగాణ ఎన్నికల్లో స్పష్టం కావడంతో టీడీపీ కూడా అదే బాటలో పయనిస్తుంది. నెగిటివ్ యాడ్స్ మాత్రమే కాకుండా టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ తో పాటు అనేక రకాలుగా ఇచ్చిన హామీలతో కూడా యాడ్స్ ను రూపొందించాలని నిర్ణయించారు. పాజిటివ్ వే లో వెళ్లేకంటే నెగిటివ్ తోనే వెళ్లడం మంచిదని టీడీపీ యూత్ వింగ్ కూడా సూచించడంతో ఆ దిశగా యాడ్స్ రూపొందిస్తున్నారని తెలిసింది. ఎటూ అధికార పార్టీ తాము అమలు చేసిన సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని, వాటిని ఎండగడుతూ వ్యతిరేకంగా ప్రకటనలు రూపొందిస్తే అవి ఎక్కువ ఆకట్టుకుంటాయని సీనియర్ నేతలు కూడా భావిస్తున్నారు. అమరావతి ఈ ఐదేళ్లలో ఎలా నాశనం అయిందో కూడా ఈ యాడ్స్ ద్వారా తెలియజేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కినదానిని కూడా ప్రస్తావించనున్నారు. దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన మహిళ ఆటోలో ఇంటికి వచ్చి రహదారులు బాగాలేక నడుములు పోయినట్లు నటించిన యాడ్ ఒకటి వైరల్ అవుతుంది. ఇప్పటికే యాడ్స్ కు సంబంధించి షూటింగ్ ప్రారంభమయినట్లు ఒక సీనియర్ నేత తెలుగు పోస్ట్ కు తెలిపారు అయితే ఇప్పటికిప్పుడు కాకుండా ఎన్నికల సమయంలో నెగిటివ్ యాడ్స్ ప్లే అయ్యేలా చూడాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా, కోర్టును ఆశ్రయించినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందుకనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే నెగిటివ్ యాడ్స్ ను ఎక్కువగా ప్లే చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఈ యాడ్స్ రూపకల్పనలో ఒక ముఖ్య పాత్రికేయుడు కూడా సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో హైదరాబాద్ లోని ఒక కంపెనీలో ఈ ప్రకటనలు తయారవుతున్నాయి. నోటిఫికేషన్ తర్వాత ఈ యాడ్స్ టీవీల్లో కనిపించేలా తెలుగు దేశం పార్టీ అధినేత ప్లాన్ చేశారు. మొత్తం మీద తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన తరహాలోనే ఏపీలోనూ టీడీపీ వ్యవహరించాలని డిసైడ్ అయింది.

# టీడీపీ గూటికి పార్థసారధి

విజయవాడ, జనవరి 20,కృష్ణా జిల్లాలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో నేతలు పక్క చూపులు చూస్తున్నారు. టిక్కెట్లు దక్కని వారు పక్క పార్టీలోకి వెళ్లాలని డిసైడ్ అవుతున్నారు. ఇప్పటికే పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి టిడిపిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 21న చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. అయితే ఆయన ఒక్కరే వస్తారా? లేకుంటే ఒకరిద్దరు ఎమ్మెల్యేలను తన వెంట తెస్తారా? అన్న చర్చ బలంగా జరుగుతోంది.కొలుసు పార్థసారధి సీనియర్ నేత. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మంత్రిగా వ్యవహరించారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆయన స్వతంత్రంగా వ్యవహరిస్తారు అన్న పేరు ఉంది. అందుకే పార్థసారధిని క్యాబినెట్ లోకి తీసుకోలేదు. అప్పటినుంచి ఆయన అసంతృప్తి గానే ఉన్నా.. పార్టీలో సర్దుకొని ముందుకు సాగారు. కానీ ఇప్పుడు టిక్కెట్ నిరాకరించడంతో మనస్తాపానికి గురయ్యారు. ఆయన స్థానంలో మంత్రి జోగి రమేష్ కు బాధ్యతలు అప్పగించడానికి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే టిడిపిలో చేరి జగన్ అహంకారానికి గట్టి దెబ్బ కొట్టాలని భావిస్తున్నారు. తాను ఒక్కడినే కాకుండా.. వీలైనంత ఎక్కువమందిని టిడిపిలోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఆదిశగా ప్రయత్నాలు చేస్తున్నారుఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పులుసు పార్థసారధిని కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైసిపి ఆవిర్భావం నుంచి కృష్ణమూర్తి పని చేస్తున్నారు. ఆయనకు సరైన గుర్తింపు లభించలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. కానీ అది అమలు చేయలేకపోయారు. టీటీడీ చైర్మన్ గా కూడా కృష్ణమూర్తి పేరు వినిపించింది. అటు రాజ్యసభ సీటు కూడా కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఎమ్మెల్సీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కృష్ణమూర్తి మాత్రం తనకు గురజాల టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు. కానీ జగన్ నుంచి సానుకూల స్పందన రాలేదు. అటు టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్న కొలుసు పార్థసారధిని కృష్ణమూర్తి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. టికెట్ ఇవ్వకుంటే మాత్రం పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు జంగా కృష్ణమూర్తి సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సైతం వీరిని కలవడం విశేషం. ఈయన కూడా వైసీపీలో టికెట్ దక్కలేదు. అయితే ఈ పరిణామాలు చూస్తుంటే పార్థసారథి పెద్ద నెట్వర్క్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీలోని అసంతృప్తవాదులను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు పెద్ద ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సానుభూతా.... వ్యతిరేకత...

గుంటూరు, జనవరి 20, టీడీపీ, జనసేన కూటమి గెలుస్తుందనే ధీమాతో ఆ రెండు పార్టీల్లో ఉత్సాహం తొణికిసలాడుతోంది. ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేకత తమకు లాభిస్తుందని రెండు పార్టీలు భావిస్తున్నాయి. షర్మిల సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ వైసీపీ ఓట్లకు గండి కొడుతుందని గంపెడాశతో ఉన్నాయి. ఎటొచ్చీ బీజేపీ వైఖరిపైనే మల్లగుల్లాలు పడుతున్నాయి. తటస్థంగా ఉంటుందా లేక టీడీపీతో కలిసొస్తుందా.. అంతర్గతంగా వైసీపీకి సహకరిస్తుందా అనేది అంచనా వేయలేకపోతున్నాయి. టీడీపీ ప్రకటించిన పథకాలు జగన్ ఇస్తున్నవే కదా అనే అభిప్రాయం పేదల నుంచి వ్యక్తం అవుతోంది. మధ్య తరగతి వారు మాత్రం పథకాల పట్ల సుముఖంగా లేరని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైసీపీ పీకల్లోతు సమస్యల్లోకి జారిపోతోంది. ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు సొంత పార్టీలోనే తిరుగుబాట్లకు అవకాశమిచ్చింది. నియోజకవర్గాల మార్పు చేర్పులు, సిట్టింగులకు టిక్కెట్ల నిరాకరణ ఆ పార్టీని కుదిపేస్తున్నాయి. మరోవైపు సీఎం జగన్ చెల్లెలు షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపడుతున్నారు. ఎంతమంది నాయకులు, కార్యకర్తలను లాక్కెళ్తారోననే ఆందోళన రేకెత్తిస్తోంది. ఇవన్నీ తమ విజయానికి సోపానాలుగా టీడీపీ, జనసేన భావిస్తున్నాయి. గెలుపు లాంఛనమేనన్నట్లు సంతోషంలో మునిగి తేలుతున్నాయి.సీఎం జగన్ మాత్రం విజయం సాధిస్తామనే ధీమాతో ఉన్నారు. ప్రజలకు అందుబాటులో లేని.. ప్రజా సమస్యలను పట్టించుకోని నేతలను ఏరిపారేస్తున్నట్లు పార్టీ క్యాడర్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. గత ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయామనే ఉక్రోషంతో అన్నీ పార్టీలు ఏకమై తన మీద యుద్ధానికి తలపడుతున్నట్లు జగన్ ప్రజల నుంచి సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారు. పేదలకు తామిస్తున్న పథకాలను ఓర్వలేక ఆచరణకు సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నారంటూ విపక్షాలపై ఎదురు దాడి చేస్తున్నారు. వైసీపీలో చెత్తను వేరేస్తుంటే.. ఆ చెత్తను తీసుకెళ్లి ఏం చేసుకుంటారంటూ విపక్షాలను జగన్ టార్గెట్ చేస్తున్నారు.వైసీపీ మళ్లీ గెలుస్తుందనే ధీమా వెనుక బీజేపీ సాయం ఉండే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పటిదాకా ఢిల్లీ బాద్ షాలు తాము ఎటు వైపుండేదీ స్పష్టం చేయలేదు. టీడీపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే మళ్లీ వైసీపీ అధికారానికి రావొచ్చని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. తటస్థ వైఖరితో ఒంటరిగా బరిలోకి దిగి అంతర్గతంగా టీడీపీ కూటమికి ఆసరాగా నిలుస్తుందా.. వైసీపీకే రహస్య మిత్రుడిగా సాయం చేస్తుందా అని రెండు వైపులా ఉత్కంఠ నెలకొంది. అయోధ్యలో రాముడి గుడి ప్రారంభోత్సవం అయ్యాక కమలనాథుల నిర్ణయం వెలువడే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# అయోధ్యకు శ్రీవారి లడ్డూలు?

## తిరుపతి ఎయిర్పోర్ట్ నుంచి ప్రత్యేక కార్గో ఛాపర్ ద్వారా తరలింపు

తిరుపతి,రామజన్మభూమి అయోధ్యకు శ్రీవారికి ఎంతో ప్రీతికరమైన లడ్డూలను టీటీడీ తరలించింది. 22వ తేది దేశమంతా రామనామంతో మారుమ్రోగనున్న వేళ, రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ శ్రీవారి లడ్డూ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనుంది. శుక్రవారం సాయంత్రం తిరుమల నుంచి తిరుపతికి లక్ష లడ్డూల శనివారం ఉదయం తిరుపతి ఎయిర్పోర్ట్ తరలింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్యలో శ్రీరామ చంద్రమూర్తి ఆలయ ప్రారంభోత్సవానికి లక్ష లడ్డూలు పంపిణీ చేయాలని పాలకమండల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కుందన్నారు. లక్ష లడ్డూలను తయారు చేసి, శుక్రవారం ప్రత్యేకంగా పాకింగ్ చేయించారు . శనివారం తిరుపతి విమానాశ్రయం నుండి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రత్యేక కార్గో ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా అయోధ్యకు లడ్డూలు చేరుకున్నాయి.

# పాత నేతలకు ప్యాకప్....

తిరుపతి, జనవరి 20,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఈసారి గెలుపు అత్యంత అవసరం. ఇప్పుడు గెలవకపోతే ఇక పార్టీ మనుగడ కూడా కష్టమే. ఈ పరిస్థితుల్లో ఫార్టీ ఇయర్స్ ఇండ్రస్ట్రీస్ ఈసారి ఎన్నికల్లో కొన్ని కఠిన నిర్ణయాలనే తీసుకుంటారని చెబుతున్నారు. గెలుపు ఆధారంగానే టిక్కెట్లు ఉంటాయని చెబుతున్నారు. ఫ్యామిలీ ప్యాకేజీలు, సీనియారిటీ, లాయల్టీని పక్కన బెట్టి రియాలిటీ వైపు మొగ్గు చూపుతారంటున్నారు. అందుకోసం సీనియర్ నేతలను కూడా ఈసారి పక్కన పెట్టే అవకాశాలున్నాయి. అందుకోసమే ఆయన అనేక రకాలుగా కసరత్తులు చేస్తున్నారు. సర్వేలతో మాత్రమే కాకుండా లోకల్ క్యాడర్ నుంచి ఫీడ్ బ్యాక్ కూడా చంద్రబాబు తీసుకుంటున్నారు.అందుకే ఈసారి గతంలో మంత్రులుగా పనిచేసిన వాళ్లని.. పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకున్నారని.... జెండా కోసం ఎక్కువ ఖర్చు చేశారని.. ఇవన్నీ ట్రాష్ అని చంద్రబాబు డిసైడ్ అయినట్లుంది. అందుకే ఇప్పటి వరకూ ఎవరికీ చంద్రబాబు ఎలాంటి హామీ ఇవ్వలేదు. చివరి నిమిషంలో ఎన్ఆర్ఐలతో పాటు యువకులను పెద్ద సంఖ్యలో బరిలోకి దించుతారన్న సమాచారంతో ఇప్పుడు సీనియర్ నేతలలో టెన్షన్ మొదలయింది. చింతమనేని ప్రభాకర్ వంటి నేతలపైనా అసమ్మతి తీవ్ర స్థాయిలో సొంత పార్టీ క్యాడర్ నుంచి వ్యక్తం అవుతుండటంతో కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన నిర్ణయించుకున్నారని తెలిసింది.వైసీపీ అధినేత జగన్ ముందుగానే అభ్యర్థుల జాబితాను ప్రకటించుకుంటూ వెళుతున్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయం బయట వ్యక్తులు హవా

విబారే న్యూస్అనంతపురం ప్రతినిధి జనవరి20 అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బయట వ్యక్తుల హవా రోజు రోజుకు శ్రుతి మించిత పోతున్నారు, వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం లో గత కొన్నిరోజులుగా బయట వ్యక్తులు కార్యాలయంలోపల సిబ్బంది కూర్చోవాల్సిన సీట్లలో దర్జాగా కూర్చుని తాము అధికారులు అనే విధంగా వ్యవహరిస్తూ కార్యకలాపాలు చేస్తూ అందిన కాటికి దోచుకోవడానికి అడ్డు అదుపు లేకుండా పోతోందని పలువురు వ్యక్తులు ప్రజాసంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు ఇదంతా జరుగుతున్న సబ్ రిజిస్టర్ మాత్రం చూసి చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు ఇదేమిటి అని ప్రశ్నించే వారు కరువయ్యారు ఈ విషయంపై విబారే ప్రతినిధి ఐజి గారిని చరవాని ద్వారా వివరణ కోసం ప్రయత్నించగా స్పందన లేకపోయింది ఇది ఇలా ఉండగా ఇదే కార్యాలయంలో డబల్ రిజిస్ట్రేషన్లు చేసిన సంఘటనలు మరెన్నో ఉన్నాయని మరోవైపు విమర్శలు, ఆరోపణలు లేకపోలేదు అన్నారు ఇపటికైన జిల్లా కలెక్టర్ ఉరవకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం జరిగే వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు

## క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ఆడుదాం ఆంధ్ర..



కోసిగి,జనవరి 20(విభారె న్యూస్) గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యమని కోసిగి మండల వైఎస్సార్సీపీ మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు శనివారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు యంపీడీఓ కార్యాలయం ఆవరణ యందు యంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ,మండలంలోని 19 సచివాలయాల నుంచి వచ్చిన జట్ల మధ్య ఈనెల 10వ తేది నుండి 20వ తేది వరకు మండల స్థాయిలో జరిగిన పోటీల్లో గెలుపొందిన జుట్టు ఈనెల 24వ తేది నుండి 28వరకు జరిగే నియోజకవర్గ స్థాయిలలో ఆడుదాం ఆంధ్రలో పాల్గోనాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అనంతరం వాలీబాల్ విజేత 4వ సచివాలయం,కోసిగి,ఖోఖో విజేత వందగల్లు,కబడ్డీ విజేత 4వ సచివాలయం,షటిల్ బ్యాడ్మింటన్ 5వ సచివాల యం,క్రికెట్ విజేత 1వ సచివాలయంలోని క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర ఆర్గనైజర్లు పీడీ ఖలీల్ అహ్మద్, రాజారాం మోహన్,యంపీపీ ఈరన్న,డి.మంగమ్మ, యన్ నాగ రాజు,జగదీష్ స్వామి,బుళ్ళి నరసింహులు,బసిరెడ్డి,హోళగుంద కోసిగయ్య,హాజీ ఉస్మాన్,వందగల్లు లక్ష్మయ్య,రాజేష్, కాంట్రాక్టు నేలకోసిగి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణ కు భక్తుల విరాళం.

విభారె న్యూస్ జనవరి 20 శ్రీశైలం..శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల వారి దేవాలయంలో ప్రతినిత్యం భక్తులకు జరిగే అన్న ప్రసాద వితరణకు గాను కర్నూలు జిల్లా వాస్తవ్యులు జి. రామకృష్ణయ్య రు.1,00,000 లను, ఎం. రవికుమార్ గుంటూరు వాస్తవ్యులు రు.1,00,116 లను విరాళంగా దేవాలయ పర్యవేక్షకులు ఎ. నాగరాజుకు అందజేయడం జరిగినది. వీరికి దేవాలయం వారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి, శాలంవాతో సత్కరించి సామి అమ్మ వార్ల లడ్డు ప్రసాదాన్ని అని అందజేసి సామి అమ్మవార్ల చిత్రవటాన్ని అందజేశారు..




# సబ్ రిజిస్టర్ కార్యాలయం బయట వ్యక్తులు హవా

విబారే న్యూస్అనంతపురం ప్రతినిధి జనవరి20 అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బయట వ్యక్తుల హవా రోజు రోజుకు శ్రుతి మించిత పోతున్నారు, వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం లో గత కొన్నిరోజులుగా బయట వ్యక్తులు కార్యాలయంలోపల సిబ్బంది కూర్చోవాల్సిన సీట్లలో దర్జాగా కూర్చుని తాము అధికారులు అనే విధంగా వ్యవహరిస్తూ కార్యకలాపాలు చేస్తూ అందిన కాటికి దోచుకోవడానికి అడ్డు అదుపు లేకుండా పోతోందని పలువురు వ్యక్తులు ప్రజాసంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు ఇదంతా జరుగుతున్న సబ్ రిజిస్టర్ మాత్రం చూసి చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు ఇదేమిటి అని ప్రశ్నించే వారు కరువయ్యారు ఈ విషయంపై విబారే ప్రతినిధి ఐజి గారిని చరవాని ద్వారా వివరణ కోసం ప్రయత్నించగా స్పందన లేకపోయింది ఇది ఇలా ఉండగా






ఇదే కార్యాలయంలో డబల్ రిజిస్ట్రేషన్లు చేసిన సంఘటనలు మరెన్నో ఉన్నాయని మరోవైపు విమర్శలు, ఆరోపణలు లేకపోలేదు అన్నారు ఇపటికైన జిల్లా కలెక్టర్ ఉరవకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం జరిగే వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు


# జిల్లా సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ...



విభారె న్యూస్ జనవరి 20 కర్నూలు (జిల్లా ప్రతినిధి).కర్నూలు జిల్లా సరిహద్దు పంచలింగాల చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్.జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి.అక్రమ రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలి.ప్రతి వాహానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ? తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టులలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు - పంచలింగాల చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.మద్యం,డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహానాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలన్నారు.అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు.చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.పలు సూచనలు,సలహాలు చేశారు.సీసీ కెమెరాలు,గట్టి ఫోర్సు ను ఏర్పాటు చేసి బాగా మానిటరింగ్ చేయాలన్నారు.చెక్ పోస్టులలో 24 గంటలు తనిఖీలు నిర్వహించాలన్నారు. వాహానాల తనిఖీల విరామం లేకుండా రెగ్యులర్గా సీసీ కెమెరాలలో రికార్డ్ అవుతున్నాయా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.చెక్పోస్టుల వద్ద అనుబంధ శాఖల సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు పట్టణ డిఎస్పీ విజయశేఖర్,స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఇంచార్జ్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి ,సెబ్ ఏ ఈ ఎస్ రాజశేఖర్ గౌడ్,కర్నూలు తాలుకా ఎస్సైలు ఉన్నారు.

# గ్రామ సంప్రదాయం ప్రకారంమే రథోత్సవం జరిపించండి

కోసిగి,జనవరి 20(విభారె న్యూస్) కోసిగి మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో ఈనెల 25తేదీన జరగనున్న శ్రీ శ్రీ అంబా భవాని అమ్మవారు రథోత్సవం కార్యక్రమం చాలా సంవత్సరాల నుండి గ్రామంలో వస్తున్న ఆనవాయితి ప్రకారమే రథోత్సవం కార్యక్రమం జరిపించాలని అర్లబండ గ్రామ మేటి గౌళ్లు మరియు గ్రామ పెద్దలు కోసిగి ఎస్సై సతీష్ కుమార్ ను కోరుతూ వినతిపత్రం వారు అందజేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన గ్రామంలో జరిగే రథోత్సవం ను మా పూర్వీకులు నుండి తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారమే జాతర జరిగే విదంగా చూడాలని ఎస్సైని కోరినట్లు వారు తెలిపారు. జాతర రోజున సర్కారు కుంభం మేటి గౌళ్లు ఇంటి నుంచి మేలా తాళాలతో, బాజా భజంత్రీలు, డప్పు వాయిద్యాలతో కలశం కుంభం తీసుకుని కొండపైకి అమ్మవారి దేవాలయానికి వెళ్లి అక్కడి నుండి కిందకు రథశాల వరకు మగ్రి స్వామి తాత ఆధ్వర్యంలో ఊరేగింపుగా వచ్చి రథంనకు పూజలు నిర్వహించిన తర్వాత రథోత్సవ కార్యక్రమం జరుగుతుంద నితెలిపారు.అలాగే జాతరకు ఒక వారం రోజుల ముందు శుక్రవారం రోజు న శ్రీ శ్రీ శాంభవి మాత పల్లకి మహోత్సవం



గ్రామ వీధుల గుండా జరిగేది. అయితే నిన్న శుక్రవారం రోజున అమ్మవారి పల్లకి ఊరిలోకి రాలేదని, కావున మా పూర్వీకుల పెద్దల నుండి ఆనవాయుతీగా వస్తున్నటువంటి ఆచారామును వెనుకటివలే కొనసాగింప చేయాలని వారు పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్లబండ గ్రామ పెద్దలు, మేటి గౌళ్లు అదెప్ప, వేంకటేశులు,గాదిరెడ్డి, కిష్టప్ప , పరుశురాం తదితరులు పాల్గొన్నారు.ఈ విషయమై కోసిగి ఎస్సై సతీష్ కుమార్ ను వివరణ కోరగా ఆర్లబండ గ్రామంలో ప్రశాంత వాతావరణం లో జాతర జరిగే విదంగా ఇరువురి తో చర్చించ నున్నట్లు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, కమిషనర్ రవిచంద్రా రెడ్డి**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 20-కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత భారత్ సంకల్పయాత్ర శనివారం పట్టణంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమపథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి,అర్హులై ఉండి సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందని వారు ఉంటే వారిని నమోదు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంవికాసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని 2023,నవంబర్ 25వ తేదీన ప్రవేశ పెట్టడం జరిగిందనిఇందులో భాగంగా



నంద్యాల పట్టణం నందు 20-21వ తేదీల యందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గిరిజన సమాజాలకు గౌరవం. హక్కులు. అవకాశాలు. సాధికారత పై మహిళలకు భరోసా. అయుస్మాన్ భారత్. పిఎం జనారోగ్య యోజన. అణగారిన వర్గాలకు సామాజిక భద్రత. పిఎం జన్ - ధన్ యోజన. పిఎం సురక్ష



యెజన . రైతు సంక్షేమానికి భరోసా. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం వార్డు కౌన్సిలర్. కో అప్షన్ నెంబర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం . మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్.**



పెద్దకడబూరుజనవరి 20 ( విభారెన్యూస్ ప్రతినిధి) పెద్దకడ బూరు మండల కేంద్రంలోని స్థానిక జాప్ కార్యాలయం నందు శనివారం జాప్ మండలఅధ్యక్షుడురంగముని,ప్రధానకార్యదర్శి బజారి .ఆధ్వర్యంలో జాబ్యూనియన్సభ్యులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై చర్చిం చడం జరిగింది. అనంతరం జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్. సుధాకర్. మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేష న్తో తో సంబంధం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల కు ప్రభుత్వానికి వారధిలో పనిచేస్తున్న విలేకరులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించితగున్యాయంచేసేవిధంగాప్రభుత్వాలుతగుచర్యలు తీసుకో వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు .సిసింద్ర, నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు గణేష్,రామకృష్ణ.రుషి . బీమా, శివరాజ్, ఆశీర్వాదం. పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రునకు పూజలు నిర్వహించిన పీఠాధిపతి సుభుదెంద్ర తీర్థులు..



విభారె న్యూస్ జనవరి 20 మంత్రాలయం..మంత్రాలయం క్షేత్రంలో శ్రీరామచంద్రుని 52 అడుగుల ఏకశిలా విగ్రహం ప్రతిష్ట సోమవారం రోజున జరుగునని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదెంద్ర తీర్థులు స్వామిజి అన్నారు అయోధ్యలో శ్రీరామ మందిరము పున ప్రతిష్ట మహోత్సవం జరుగునని అదే రోజున మంత్రాలయంలో కూడా శ్రీరాముని ఏకశిలా విగ్రహం ప్రతిష్ట జరుగుతుందిఅని స్వామీజీ తెలిపారు. శ్రీరామ విగ్రహంకు మందిరము కృషి చేసిన బెంగళూరుకు చెందిన అభయ రామసేవ సమితి ట్రస్ట్ వారు. ప్రెసిడెంట్ కృష్ణమూర్తి,స్వప్న శర్మ,కే. వి. నాగరాజు గుప్తా, శ్రీనివాస్ రెడ్డి,సుబ్బ నరసింహ,హరీష్, ద్వారకా నాథ్,వారు మీడియాతో మాట్లాడుతూ మంత్రాలయం సమీపంలో సీతారాములు ఒక బండ రాయి పైన విశ్రాంతి తీసుకున్న ఆ బండ రాయితో శ్రీగురురాఘవేంద్ర స్వామిబృందావనముగా నిర్మించు కున్న స్థలంఅన్నారు.అందుకోసమే శ్రీరాముని 52 అడుగుల ఏకశిలా విగ్రహం మందిరము కు కృషి చేశామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

### అమరావతి దళిత జేఏసీ కన్వీనర్ లూథర్‌బాబు మృతి

గుంటూరు,జనవరి20 ): అమరావతి దళిత జేఏసీ కన్వీనర్ గడ్డం మార్టిన్ లూథర్‌బాబు గుండెపోటుతో మృతి చెందారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురవడంతో తాడేపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. లూథర్‌బాబు మృతి ఉద్యమానికి తీరని లోటని అమరావతి ఐకాస నాయకులు తెలిపారు. అమరావతి ఉద్యమంలో దళితులను ముందుండి నడిపించడంలో ఆయన చేసిన పోరాటం వృథా కాదన్నారు. ఉద్యమం చివరి దశకు వచ్చిన సమయంలో మార్టిన్‌ను కోల్పోవడం బాధాకరమన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190